క్లుప్తంగా

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు పాఠశాలలో స్వచ్ఛమైన ఆహార పదార్థాలు ప్రదర్శించి వాటి విలువలను సంద ర్శకులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పొట్లా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మారుతున్న జీవన విధానం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి విద్యార్థి పోషకాలు కలిగిన మంచి ఆహారం తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠ శాల విద్యార్థులు ఉపాధ్యాయులు, శ్రీమన్నా రాయణ కాలనీ వాసులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

మేళ్లచెరువు : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ పరమేష్ కోరారు. మంగళవారం మం డల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం మేళ్లచెరువు శివారు లో హుజూర్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోరు, పైపులైన్ ఏర్పాటు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న జైపాల్‌రెడ్డి

మునగాల : మండలంలోని నేలమర్రిలో గల హరిజన కాలనీలో తాగునీటి సమస్యను అధిగ మించేందుకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి నిధుల నుంచి మంజూరైన రూ.రెండు లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బోరు, పైపులైన్ ఏర్పాటు పనులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నలబోలు సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భిక్షంరెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, వీరారెడ్డి, గ్రామపెద్దలు సుదరయ్య, హరీష్, వెంకన్న, మణికంఠ, రాములు పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



అనాథ ఆశ్రమానికి బియ్యం అందజేస్తున్న ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు

హుజూర్‌నగర్ : వరల్డ్ ప్రాణిక్ హీలింగ్, అర్హ టిక్ యోగ ఫౌండర్, ప్రపంచ ఆధ్యాత్మిక గురువు మాస్టర్ చోవా కోక్ సూయి మహా సమాధి రోజును పురస్కరించుకుని ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సూర్యాపేట, హుజూర్‌న గర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని జీప్సీ అనాథ ఆశ్రమానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. బంజారా కాలనీలోని పేదలకు అన్నదానం చేశారు. అదే విధంగా తిలక్‌నగర్‌లో గాయపడిన సుతార్ మేస్త్రి కె.సుధాకర్‌కు 25 కేజీల బియ్యం అంద జేశారు. ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, రాజే ష్, అంజయ్య, వెంకటేశ్వర్లు, కనకారావు, శ్రీనివాస్, ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యద ర్శి సులువ శ్రీను, డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బాబురావు, అనాథ ఆశ్రమం నిర్వాహకులు ధన్‌పాల్ పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్లపై కేసు నమోదు

హుజూర్‌నగర్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను మంగళవారం పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ లోని నందిగామ మండలం కంచేల గ్రామ వద్ద గల ఇసుక ర్యాంప్‌లో రెండు టిప్పర్లలో ఇసుక నింపుకొని గరిడేపల్లి మండలం కీతవారిగూడెం లో దిగుమతి చేసేందుకు వస్తున్నాయి. ఆ సమ యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న స్థానిక పోలీసులు ఎంబీ కాల్వ వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లను పట్టుకున్నారు. టిప్పర్ల డ్రైవర్లు మర్రి కొండల్‌రావు, మేక తిరు పతిరావులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయించాలి

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో మాదిగల జనాభా ఎక్కువ ఉన్న చోట మాదిగలకు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేయడంలో తాత్సారం చేస్తున్న బీజేపీకి వచ్చే ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు విజయ్ భాస్కర్, పి.కాటమయ్య, ఎం.ముక్కంటి, జి.ఉపేందర్, ఆర్.రాము, ఆర్.మహేష్, కె.సైదులు, బి.శంక ర్, కె.రాము తదితరులు పాల్గొన్నారు.

బోర్లు వెలవెల.. రైతన్న విలవిల

- భూగర్భజలాలు తగ్గడంతో అడుగంటిన బోర్లు, బావులు
- నీరందక ఎండిపోతున్న వరిపైర్లు
- ఆందోళన చెందుతున్న రైతులు

మునగాల : తీవ్ర వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు తగ్గి ప్రస్తుత యాసంగి సీజన్‌లో మునగాల మండల వ్యాప్తంగా సాగు చేసిన వరిపైర్లకు సాగు నీరు అందడం లేదు. దీంతో బోర్లు, బావుల కింద సాగు చేసిన పొలాలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.20 నుంచి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టి మరో పక్షం రోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశగా ఎదురు చూసే సమయంలో కళ్లముందే పైర్లు ఎండిపోవడం తో రైతాంగం బోరున విలపిస్తోంది.



ముకుందాపురంలో ఎండిపోయిన వరి పొలం



బరాఖత్‌గూడెంలో తగ్గిన బోరు

30 శాతం ఎండిపోయిన పంటలు

కాగా, మండల వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో సుమారు 18 వేల ఎకరాల్లో వరి సాగుచేశారు. ఇప్ప టికే 30 శాతం పైర్లు ఎండిపోగా మరో 20 శాతం మేర ఎండిపోయే దశకు చేరుకుంది. మార్చి మొదటి వారంలో సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తే రైతాంగానికి కొంతమేర ఉపశమనం కలిగేది. కానీ సాగర్ నీటి కోసం ఎదురుచూసిన రైతాంగానికి నిరాశే మిగిలింది. పొలాలు ఎండిపోవడంతో రైతాం గం తీవ్ర నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి నెల కొన్నది. ఎండిపోయిన పంటలను సర్వే చేసి ప్రభు త్వం ఆదుకోవాలని రైతాంగం కోరుతోంది.

నాలుగు ఎకరాల వరిపైరు ఎండిపోయింది



నాకున్న రెండెకరాలతో పాటు మరో పది ఎకరాలు కౌలుకు చేశాను. పంట చేతికొచ్చే సమయంలో సాగు టనీరు అందక నాలుగు ఎకరాల వరిపైరు ఎండిపోయింది. మిగిలిన 8ఎకరాలకు సాగునీరు అంతంత మాత్రంగానే అందుతోంది. ఇప్పటివ రకు సుమారు రూ.లక్ష మేర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

– చల్లా గంగయ్య, బరాఖత్‌గూడెం

ప్రభుత్వం ఆదుకోవాలి



నాకున్న మూడెకరాల భూమిని బోరు ఆధారంగా సాగుచేశాను. నెల రోజుల క్రితం వరకు బోరు ద్వారా పైరుకు సాగునీరు అందిం చాను. గత నెలరోజులుగా బోరు ఎండిపోయి సాగునీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో ఎకరం మేర వరిపైరు ఎండిపోయింది. మిగతా రెండెకరాలు కూడా చేతికి వస్తుందో రాదోనని అనుమానం ఉంది. ప్రభుత్వం ఆదుకోవాలి.

– తుమ్మల శ్రీనివాస్, ముకుందాపురం

నష్టపరిహారం అందించాలి



మండల వ్యాప్తంగా ఇప్ప టికే రెండువేల ఎకరాల్లో వరిపైర్లు ఎండిపోయాయి. మరో ఐదువేల ఎకరాల వరి ఎండిపోయే ప్రమాద ముంది. ఒక్కో ఎకరాకు సుమారు రూ.30వేల మేర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి ఎండిన పంటలను వ్యవసాయ శాఖ సిబ్బం దితో సర్వే చేయించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

– దేవరం వెంకటరెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకులు, మునగాల

రోడ్లకు రూ.56.17 కోట్లు మంజూరు

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కోదాడ : గడిచిన పది సంవత్సరాలుగా కనీసం అభి వృద్ధికి, మరమ్మతులకు కూడా నోచుకోని కోదాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాయంతో రూ.56.17 కోట్లు మంజూరు చేయిం చినట్లు ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా 35 బీటీ రోడ్లు, 8 వంతెనల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కోదాడలో రూ.26 కోట్లతో వంద పడకల వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, ప్రభుత్వ వైద్యశాలకు సిటీ స్కాన్ మిషన్ మంజూరు చేయించినట్లు తెలిపారు. దీంతో పాటు శ్రీరంగాపురం, బాలాజీనగర్‌లలో అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణ పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.35 కోట్లు ఇదివరకు మంజూరు చేయించామని, త్వరలో ఆ పనులన్నీ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి రెడ్లకుంట ఎత్తిపోతల పథకం కోసం రూ.47.64 కోట్లు, శాంతిన గర్ ఎత్తిపోతల పథకం మరమ్మతులకు రూ.5.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రస్థా నంలో నిలుపుతామని ఆమె అన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

గరిడేపల్లి : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అ న్నారు. మంగళవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆ యన రికార్డులను పరిశీలించి మాట్లాడారు. హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో మట్టపల్లి, వద్ద రాష్ట్ర సరిహద్దు, చిల్లేపల్లి వద్ద జిల్లా సరిహద్దు ఉన్నట్లు తెలిపారు. మట్టపల్లి సరిహద్దు వద్ద 11 మంది పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, ఐటీ తదితర శాఖల అధికారులతో చెక్‌పోస్టును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.



గరిడేపల్లి పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీఐ చరమందరాజు

కార్యక్రమంలో ఎస్ఐ ఈట సైదులు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల స్వీకరణ

కోదాడఅర్బన్ : కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మంగళ వారం ముగిసింది. బార్ అసోసియేషన్ అధ్యక్ష పద వికి ఎస్ఆర్‌కె మూర్తి, ఎలకా సుధాకర్‌రెడ్డి, సాధు శరత్‌బాబు, నాళ్లం రాజన్న, చింతకుంట్ల రామిరెడ్డి, గాలి శ్రీనివాస్‌నాయుడు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉపాధ్యక్షుడి పద వికి గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, బండి వీరభద్రం, తూములూరి సీతారామరాజు, ప్రధాన కార్యదర్శి పదవికి ఉయ్యాల నర్సయ్య, గట్ల నర్సింహారావు, బండి వీరభద్రం, సాధు శరత్ బాబు, చింతకుంట్ల రామిరెడ్డి, తమ్మినేని హనుమం తరావు, సంయుక్త కార్యదర్శి పదవికి కోడూరు వెం కటేశ్వరరావు, సరికొండ హనుమంతరాజు, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, షేక్ కరిముల్లా, కోశాధికారి పదవికి కోడూరు వెంకటేశ్వరరావు, తూములూరి సీతారామ రాజు, సరికొండ హనుమంత్‌రాజు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి పాలూరి హేమలత, మందా వెం కటేశ్వర్లు, షేక్ కరిముల్లా, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి పదవికి వేల్పుల మోషె, పోలూరి హేమ లత, మహిళా ప్రతినిధి పదవికి వి.ధనలక్ష్మి, 1వ కార్యవర్గ సభ్యుడి పదవికి దొడ్డా శ్రీధర్, మహ్మద్ హుస్సేన్, 2వ కార్యవర్గ సభ్యుడి పదవికి సామా నవీన్‌కుమార్, బి.దుర్గ, 3వ కార్యవర్గ సభ్యుడి పద వికి షేక్ నాగుల్ పాషాలు నామినేషన్లు వేశారు. ఈ నెల 21న నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత కలిగిన నామినేషన్ల వివరాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారి వేజెళ్ల రంగారావు, ఉప అధికారు లు షేక్ జానీపాషా, ఆవుల మల్లికార్జునరావు తెలిపారు. ఈ నెల 22న నామినేషన్ల ఉప సంహర ణ, 28న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

28 నామినేషన్లు దాఖలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వి.అంజ య్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 11 పదవులకు 28 నామినేషన్లు దాఖలైనట్లు వారు తెలిపారు. బుధవారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

కోదాడలో ఆధ్యాత్మిక సందడి



చెన్నకేశవస్వామి అవతారంలో దర్శనమిచ్చిన శ్రీరాముడికి పూజలు చేస్తున్న రుత్వికులు



హోమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ సామినేని ప్రమీల- రమేష్ దంపతులు

- వైభవంగా శ్రీకోదండరామాలయ పునః ప్రతిష్ఠాపనోత్సవాలు
- చెన్నకేశవస్వామిగా శ్రీరాముడు దర్శనం
- హనుమంతుడికి సింధూరార్చన

కోదాడ అర్బన్ : శ్రీకోదండరామస్వామి ఆలయ పునః ప్రతిష్ఠాపనోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గత నాలుగురోజులుగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పట్టణం మారుమ్రోగుతోంది. బుధవారం మూలమూర్తుల ప్రతిష్ఠాపనోత్సవం ఉండడంతో బం ధువులతో ప్రతి ఇంట్లో కోలాహలం కొనసాగుతోం ది. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం యాగశాల వద్ద రుత్వికులు విశేష పూజలు, నిర్వహించారు. అం జనేయస్వామికి అభిషేకం, సింధూరార్చన, మన్య సూక్త వాహనం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రో క్తంగా నిర్వహించారు. కాగా, ఈ యాగశాల వద్ద జరిగిన హోమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, రమేష్ దంపతులతో పాటు పట్టణ ప్రము ఖులు పాల్గొన్నారు. శ్రీరాములవారు.. చెన్నకేశవస్వా మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సం దర్భంగా మహర్నివేదన గావించి భక్తులకు తీర్థప్రసా లు పంపిణీ చేశారు. దేవత మూలమూర్తుల విగ్ర హాలను ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలు సాధించాలి

హుజూర్‌నగర్ : యువత అమరవీరుల ఆశయాలను సాధించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చందర్ రావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమానికి సం బంధించిన పోస్టర్లను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌లు దేశం కోసం తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. వారి స్ఫూర్తితో యువత పోరాటాలు ఉధృతం చే యాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడం లో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు రాకేష్, అనిల్, సంతోష్, రామ కృష్ణ, వివేక్, నాగరాజు, శివకుమర్, మనిదీప్, బాల కృష్ణ, టాగోర్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేత

మునగాల : మునగాల గ్రామపంచాయతీ పరిధిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఎటువంటి అనుమ తులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందడంతో ఆ వెంచర్లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని కోదాడ సబ్ రిజిస్ట్రార్‌కు మంగళ వారం లేఖ పంపినట్లు మండల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ వెంచర్లపై సామాజిక ఉద్యమ కారుడు రాయల కృష్ణ ఫిర్యాదు చేయడంతో పాటు వివిధ దినపత్రికలలో వార్తలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పట్టాదారుల సర్వేనంబర్ల నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అమాయక ప్రజలకు ప్లాట్ల రూపంలో అమ్ముతున్నారని పేర్కొ న్నారు. సర్వే నెం. 247, 256, 403, 435, 494, 496, 518, 514, 515, 550లలో గ్రామపం చాయతీ అనుమతి లేకుండా, గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమి ఇవ్వకుండా అమ్మ కాలు జరుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తహసీల్దార్ తెలిపారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండలం లోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో క్షేత్రపాలకుడికి భక్తులు మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో అర్చకులు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, ఆంజనేయస్వామికి పంచామృతాలు, తమలపాకులతో అభిషేకం, మన్యసూక్త పారాయణం, రామ, ఆంజనేయ అష్టోత్తర శత నామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై మనోహరాచ్యాలు, హరీష్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని రెడ్డి జేఏసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కర్నాటి తరు ణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మఠంప ల్లిలో విలేకరులతో మాట్లాడారు. కార్పొరేషన్‌తో రెడ్డి కులంలోని పేదలు, మధ్యతరగతికి చెందిన వారికి న్యాయం జరిగేలా అధికారులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకు లు తదితరులు ఉన్నారు.

'గేట్'లో 1027వ ర్యాంకు



గుండు రాజీవ్

గరిడేపల్లి : మండల పరిధిలోని రాయినిగూ డెం గ్రామానికి చెందిన గుండు వెంక టనారాయణ, రాం బాయమ్మ దంపతుల కుమారుడు గుండు రాజీవ్ గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూట్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్)లో జాతీయ స్థాయిలో 1027వ ర్యాంకు సాధించాడు. రాజీవ్‌ను గ్రామస్తులు, మాజీ సర్పంచ్ గుండు గుర్వయ్య అభినందించారు.

ప్రమాదమని తెలిసినా.. పరిమితికి మించి

- కూలి కోసం ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో కిక్కిరిసి వెళ్తున్న ప్రజలు

చిలుకూరు : పరిమితికి మించి ఆటోల్లో కూలీల తర లింపు ప్రమాదం అని తెలిసినా, పోలీస్ అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నా డ్రైవర్లు తమ తీరు మార్చు కోవడం లేదు. నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమా దాలు జరిగి కూలీలు మృతులుగా మారుతున్నా పనుల కోసం పేదల పరుగులు ఆగడం లేదు. చిలుకూరు నుంచి మిరపకాయ కూళ్లకు నిత్యం వం దల మంది కూలీలు కృష్ణా జిల్లాకు, ఇతర ప్రాం తాలకు వెళ్తున్నారు. ఆటోలు, ఇతర ప్రైవేటు వాహ నాల్లో పరిమితికి మించి తరలి వెళ్తున్నారు. ఇటీవల మోతె మండలంలో మిరపకాయ కూళ్లకు వెళ్తున్న కూలీల ఆటో ప్రమాదానికి గురి కావడంతో పలువురు కూలీలు మృత్యువాత పడ్డారు. ఇది జరిగిన మురుసటి రోజే కోదాడ మండల పరిధిలో మిరప కూళ్లకు వెళ్తున్న ఆటో ప్రమాదం జరిగి పలువురు కూలీలకు గాయాలయ్యాయి. నిత్యం ఎక్కడో ఒక చోట ఇలాంటి ప్రమాదాలు జరుగు తున్నా వాహనాల్లో కూలి కోసం పేదలు ఆటోలు, ట్రాలీల్లో కిక్కిరిసి వెళ్తున్నారు. ఇక్కడ పనులు దొరక్క కూలి కోసం దూర ప్రాంతాలకు వెళ్లక తప్పడం లేదని వారు అంటున్నారు. ప్రమాదాల జరగకుండా ఉండాలంటే ప్రజలకు స్థానికంగా పను లు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



చిలుకూరు నుంచి ఇతర ప్రాంతాలకు టాటా ఏస్ వాహనంలో కిక్కిరిసి వెళ్తున్న కూలీలు

మల్లు స్వరాజ్యం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మల్లు స్వరాజ్యం ఆశయా లను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మండలం లోని గోపాలపురంలో సీపీఎం కార్యాలయంలో స్వరాజ్యం రెండో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సిద్దెల వెంకటయ్య, చందాల భిక్షం, మీగడ రాములు, బండి గోపి, వెంకటేశ్వర్లు, మాధ వరావు, వెంకటనారాయణ, కోటేశ్వరరావు, సైదు లు, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



మునగాల : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళా సంఘం నాయకులు

మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయం

మునగాల : రైతాంగ సాయుధ పోరాట యోధు రాలు మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని మహిళా సంఘం అధ్యక్షురాలు షేక్ ఖాజాబీ అన్నారు. మంగళవారం మునగాల మండలంలోని జగన్నాథపురంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వరాజ్యం రెండవ వర్ధంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు వెంపటి మైసమ్మ, వెంపటి నిర్మల, దొడ్డి సుభద్రమ్మ, బొల్లం శ్రీదేవి, కాగితాల మణెమ్మ, వీరమ్మ, సుల్తానా బేగం, సీపీ ఎం నాయకులు సైదా తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

నేరేడుచర్ల : పట్టణంలోని అరిబండి భవనంలో మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని మంగళ వారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె చిత్రపటానికి నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు, పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, అనంత్ ప్రకాశ్, సిరికొండ శ్రీను, రామ్మూర్తి, తిరుతపయ్య, శ్రీనివాస్‌రావు, శ్రీను, భరత్ తదితరులు ఉన్నారు.

సందరయ్య భవన్‌లో..

నడిగూడెం : మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, దుర్గారావు, వెంకన్న పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాల యంలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, జగన్‌మో హన్‌రెడ్డి, పాడిశెట్టి రాము, పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..



నడిగూడెంలో..



మఠంపల్లిలో..

నేడు బీఆర్ఎస్ సమావేశం

హుజూర్‌నగర్ : పట్టణంలో బుధవారం బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నియోజవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌లోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 20వ తేదీన నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి కోరారు. మంగళ వారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మం డల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, పట్టణ కార్యదర్శి చిత్తలూరు సైదులు, పిచ్చిరెడ్డి తదిత రులు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కూసుమంచి: సూర్యాపేట జిల్లా మోతె మండ లం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెం డు ట్రాక్టర్లను ఖమ్మం జిల్లా కూసుమంచి మండ లంలో మంగళవారం పట్టుకున్నారు. తహ సీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసులకు అప్పగిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు.

'కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు'

అనంతగిరి : జాతీయ రహదారి విస్తరణలో భాగం గా మండలంలోని శాంతినగర్‌లో ఇళ్లు కూల్చే విష యంలో గ్రామానికి చెందిన నాయకులు అధికారు లపై ఒత్తిడి తెచ్చింది నిజం కాకపోతే ప్రమాణం చేయడానికి సిద్ధం కావాలని శాంతినగర్ మాజీ సర్పంచ్, సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తహసీల్దార్‌పై శాం తినగర్ నాయకులు ఒత్తిడి చేయడంతోనే అవసరం లేకున్నా ఇళ్ల పునాదులను కదిలించారని ఆరోపిం చారు. రోడ్డు విస్తరణలో తన ఇంటిని 85 శాతం కోల్పోయాయని, మిగిలిన 15 శాతం ఇంటిని కాపా డుకునేందుకు మాత్రమే ప్రయత్నం చేశానని తెలిపారు. తనపై కొందరు వ్యక్తిగత కక్ష సాధింపు లకు పాల్పడుతున్నారని తెలిపారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

గరిడేపల్లి : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడు దామని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి కాముళ్ల ఉదయ్ అ న్నారు. మంగళవారం వెలిదండలో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి సభను వల్లపుదాసు నరేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవైఎల్ డివిజన్ నాయకులు నరేష్, పీడీఎస్‌యూ నాయకులు విక్రమ్, శ్రీను, మహేష్, చరణ్, వేణు, సాత్విక్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం!

- దగ్ధమవుతున్న విద్యుత్ పరికరాలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాల పురంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఇళ్లలో విద్యుత్ పరికరాలు దగ్ధమవుతున్నాయని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బూరుగడ్డ రోడ్డులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సాంకేతిక సమ స్యతో ఫేజ్, న్యూట్రల్‌లో విద్యుత్ సరఫరా అవు తుండడంతో గృహ పరికరాలు కాలిపోతున్నా యని అంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేప ట్టాలని కోరుతున్నారు.

భూసదస్సును విజయవంతం చేయాలి

నడిగూడెం : సాగు భూముల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఈ నెల 23న నిర్వహించబోయే భూసదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నడిగూడెం మండ లంలోని రామాపురంలో సదస్సు కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామాపురం రెవెన్యూ పరిధిలోని 190 సర్వే నంబర్‌లో దాదాపు 2200 ఎకరాల భూములున్నాయని, ఆ భూములను సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మాధ వరెడ్డి, రామకృష్ణ, వీరస్వామి, వీరయ్య, కోటయ్య, గుర్వయ్య, సంధ్య, పాల్గొన్నారు.